అడల్ట్స్ ఓన్లీ కథ



# అదరహో... ఖజురహో!

మనసుకి నచ్చిన నెచ్చెలి మనసు గెలుచుకునేందుకు మనసివ్వడాన్ని మించిన 'థీం' మరోటుండదని మధూలిక నిరూపించింది.

కొద్దిరోజులకిందటి వరకూ నా దృష్టిలో హైదరాబాద్ అంటే ఓ 'చార్మినార్', ఓ 'గండిపేట్', ఓ టాంక్‌బండ్', ఓ 'నెక్లెస్ రోడ్', రుచులూరించే బిర్యాని, కొన్ని ముత్యాలు, మరికొన్ని గాజులు!

మరిప్పుడో, 'హైదరాబాద్' అంటే 'మధూలిక' కూడా.

★ ★ ★


సెల్ రింగయింది.

'ఖడ్గం' చిత్రం నుంచి నాకెంతో ఇష్టమైన 'నువ్వూ..నువ్వూ..' అనే పాట. కలిసిన మొట్టమొదటి క్షణంలోనే ఎంతగానో నన్నాకట్టుకున్న మాధూలిక కోసం- ఆమె నంబర్‌తో ఈ 'రింగ్ టోన్' అరేంజ్ చేసాను. సెల్‌లో ఆమె నంబర్ ఫీడ్ చేసుకున్న ఇన్నాళ్లకు ఇప్పుడు ఆ 'రింగ్ టోన్' పల్లవిస్తోంది.

అంటే మధూలిక ఆవేపు నాతో మాట్లాడేందుకు వెయిట్ చేస్తోందన్న మాట. ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది నాకు. ఆఫీస్ చాంబర్‌లో నేచేస్తున్న పని ఆపేసి, ఆమెతో 'కొన్ని జన్మల కథలు, కబుర్లు' చెప్పుకోవాలన్పిస్తోంది. అంత సమయం ఆమె కేటాయిస్తుందో లేదో? నాకు తెలియదు. అయితే ఆమె గలగలాపారే మాటల ప్రవాహమని, తొలిపరిచయంలోనే అర్థమైపోయింది. ఆమె మాట్లాడుతుంటే, ఎవరికైనా సరే...అలా మౌనం దాల్చి మరీ వినాలన్పిస్తుంది. ఆమె మాట్లాడుతున్నప్పుడు ఎర్రెర్రని తడి పెదాలు సూర్యకాంతి పడి వెండి వెలుగులను వెదజల్లుతుంటే చూడముచ్చటేస్తుంది. అందంగా ఊగే ఆమె చెవిజూకాలు, పిల్లగాలికి అల్లనల్లన కదిలే ముంగురులు తప్పక చూసి తీరాల్సిన రసవద్ఘట్టాలు.

ఆమె సమక్షంలో ఉన్నంత సేపు 'వెన్నెల్లో తాజ్‌మహల్' చెంతనున్నట్లు, పరిమళాల తుపానులో కొట్టుకుపోతున్నట్లు, సౌందర్యాల వరదలో మునకలేస్తున్నట్లు- విశాలాకాసాన్ని పిడికెడు గుప్పెట్లో బంధించినట్లు...వెండిమబ్బుల్ని తాకినట్లు- అనిర్వచనీయమైన, అద్భుతమైన అనుభూతులెన్నో మనసు పొరను సుతిమెత్తగా తాకుతాయి.

ఆమె 'కాల్' వచ్చిన లిప్తపాటులోనే ఆమె గురించిన ఆలోచనలెన్నో ఇలా నా అంతరంగ రంగస్థలిపై సుందర సురుచిర స్వప్నవీచికల్లా ఆవిష్కృతమ



పెద్దాడ ప్రకాష్

**శృంగార కథల పోటీలో వెయ్యి రూపాయల బహుమతి అందుకున్న రచన**

య్యాయి. అసంకల్పితంగానే పెదవులపై చిర్నవ్వొలికింది. 'నాలోనే నువ్వు..నాతోనే నువ్వు..నా చుట్టూ నువ్వు..' పాట కొనసాగుతోంది.

''హలో'' అన్న సుస్వరం అవతల్నుంచీ..

ఆ పదమే నేనూ అన్నాను. చిత్రంగా నా గొంతు నాక్కూడా వినిపించలేదు. అంత 'లోవాయిస్' ఒకింత ఆశ్చర్యం. ఓ కార్పొరేట్ సి.ఎం.డీగా నిత్యం ఉద్యోగులతో సమావేశమవుతూ, సమీక్షిస్తూ, ఖంగుమనే గొంతుతో సంభాషిస్తూ, అవసర ఆదేశాలిచ్చే తానేమిటి? ఈ అమ్మాయితో ఇలా గొంతు విప్పలేని అశక్తతేమిటి? కార్పొరేట్ కంపెనీల వివిధ అకేషన్లకు సంబంధించి, సందర్భానుసారం జనాకర్షణీయంగా 'ఈవెంట్స్' కండక్ట్ చేసే ఓ వ్యక్తి ముందు నా గొంతిలా మూగవోతోందేం?

ఆమె ఫోన్ కోసం ఎంతగానో ఎదురుచూసి, చూసీ-తీరా వచ్చాక గుండె గొంతుకలో కొట్టుమిట్టాడుతుండడం- పెదవినుంచి మాట బయటకు వచ్చేందుకు మొరాయించడం... బలవంతాన గొంతు పెగిలించినా నా మాట నాకే విన్పించకపోవడం... ఇప్పుడే అనుభవంలోకి వస్తున్న కొత్త విషయాలు.

ఓ 'ఈవెంట్'లో ఆమెనోసారే చూసినా, చూసిన వెన్వెంటనే మనోఫలకంపై ఆమె రూపం గాఢంగానే ముద్రపడిపోయింది. అప్పట్నుంచీ కనులు మూసినా, తెరచినా, రాత్రయినా, పగలైనా ఆమె ధ్యాసే. కనీసం లిప్తపాటైనా మరపుపొరల్లోకి వెళ్లని ఆమె రూపం చూపుల్తో చంపేస్తోంది. చిర్నవ్వుల్తో బతికించేస్తోంది. ఈ యాతన భరించలేక, విషయం అమీ తుమీ తేల్చుకుందామని తెగించి ఫోన్ చేద్దామనుకున్నా అనేక రకాల బిడియాలు అడ్డొచ్చి- అభ్యంతరపెట్టి నిలవరిస్తే.. ఇదిగో, ఆమె స్వయంగా చేసే ఫోన్ కాల్ కోసం ఇంతకాలం పట్టింది.

''హాయ్, ఏం చేస్తున్నారు..బిజీయా?''.

''లేదు..లేదు..చెప్పండి'' అంటున్నాను నేను నాలో నేనే.

''మోమాటపడి మీ విలువైన పని కాలాన్ని వృధా చేసుకోవద్దు. సరేనా!'' మధూలిక మాటల జలపాతం. ఆమెని ఏ 'ఫీలింగ్స్' చుట్టేయడం లేదా? ఎలా, ఇలా గలగలా మాటాడగలుగుతోంది. ఆమె ఎంచుకున్న 'ఈవెంట్స్ మేనేజ్‌మెంట్' రంగం ఆమెని సమర్ధవంతంగా ప్రజా సంబంధాల నిర్వహణలో రాణించేలా చేసిందా?

ఆలోచిస్తున్నాను.

''సర్! ఏ లోకంలో ఉన్నారు. ఈ లోకంలోకి దిగిరండి. నాతో మాటాడండి'' ఎదురుగా మనిషి ఉన్నట్లే అడుగుతోంది మధూలిక.

''ఏమిటీ విషయం, ఎందుకిలా ఫోన్ చేసారు?'' అనుకోకుండా అలా ప్రశ్నించి, అలా ప్రశ్నించినందుకు నామీద నేనే కినుక వహించాను. ఆమె కాల్ కోసం దివారాత్రులు ఎంతగానో ఎదురుచూసి తీరా ఇప్పుడు ఆమె మాట్లాడుతుంటే..'ఎందుకిలా ఫోన్ చేసావం'టూ పిచ్చి ప్రశ్నలు వేయడం...నాకే సరిగా అన్పించలేదు. 'లాభం లేదు. మనసుకి నచ్చిన నెచ్చెలితో ఆకట్టుకునే రీతిలో ఎలా సంభాషించాలి?' అనే విషయంలో తాను తప్పక శిక్షణ తీసుకోవాల్సిందే.

''మీరేదో మూడీగా ఉన్నట్లున్నారు. అందుకే ఇలా అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఆరోజు ఆ 'ఈవెంట్'లో అలా లేరే'' అడుగుతోందామె.

''అప్పుడెలా ఉన్నాను?''

''అప్పుడా, చాలాకాలంగా తెలిసున్న ఆత్మీయుడిలా..మరిప్పుడో! ఏదో కొత్తగా..ఇష్టం లేని కాల్ని అటెండ్ చేస్తున్నట్లు విసుగ్గా''

''అలాగా!'' ఇప్పటికి కొంత బెరుకు తగ్గినట్లయింది కాబోలు. గొంతు విప్పారింది.

''సంక్రాంతి సంబరాల వేళ కదా! ఈ నేపథ్యంలో మన 'శిల్పారామం'లో వచ్చే ఆదివారం 'విలేజ్ థీం' సెలబ్రేట్ చేస్తున్నాం. ఆ సరదాల సందట్లో మీరుంటే బాగుంటుందన్పించి ఆహ్వానిస్తున్నాను'' అంటోందామె.

''విలేజ్ థీం బాగుంది. ఈ ఈవెంట్‌లో ప్రత్యేకతలేమిటి?'' అడిగాను.

ఆమె చెబుతోంది.

''తప్పక రావాల్సిందేనా?'' వెళ్లాలని మనసులో ఉన్నా వెంటనే ఒప్పుకుంటే బాగుండదేమోననే సందేహం.


''వస్తే బాగుంటుంది'' అంటూ, అంతలోనే ''మీకు ఇన్విటేషన్ కార్డ్ కూడా అందుతుంది'' అందామె.

ఫోన్ పెట్టేసేముందు కూడా..''ఆ రోజు ఏ ప్రోగ్రామ్ ఫిక్స్ చేసుకోకండేం'' అంటూ అర్థించిందామె. చాలాసేపు ఆమె మాటలు నా చెవుల్లో గింగుర్లు తిరుగుతూనే ఉన్నాయి.

★ ★ ★

శిల్పారామం 'తెలుగుపల్లె'లా ఆవిష్కృతమైంది.

వాకిట్లో రమణీయంగా రూపుదిద్దుకున్న రంగవల్లికలు హొయలొలికిస్తూ ఆహ్వానాలకు



## మళ్లీ నటనకు సొనాలీ రెడీ!

ఆమధ్య పెళ్లి చేసుకుని ఓ కొడుకును కూడా కన్నది సొనాలీ బెంద్రే. స్లిమ్ హీరోయిన్‌గా ఖ్యాతిగాంచిన సొనాలీ బెంద్రే డెలివరీ తర్వాత తన పర్సనాలిటీలో వచ్చిన మార్పుల్ని- డైటింగ్, ఎక్సర్‌సైజులు వగైరాల ద్వారా ఇప్పుడు సెట్‌రైట్ చేసుకుని తిరిగి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతోందిట. ప్రస్తుతం కొన్ని యాడ్ ఫిలింస్‌ని అంగీకరించిన సొనాలీ మంచి ఆఫర్లు గనక వస్తే అటు బాలీవుడ్‌లోనే కాకుండా ఇటు టాలీవుడ్‌లోనూ నటిస్తుందిట.

ఆహ్వానం పలుకుతున్నాయి. ఆవరణంతా అలము కున్న సన్నటైన ఎర్రమట్టి రోడ్లు, వాటికిరుపక్కలా ఏర్పాటైన చిన్నపాటి గుడిసెలు, వాటిలో కొలువైన టీ దుకాణాలు..ఆ దుకాణాల తడికలకు ఒకటి నాటి 'బ్లాక్ అండ్ వైట్' కళాఖండాల పోస్టర్లు అతి కించి ఉన్నాయి. వచ్చీపోయేవారు ఆ దుకాణాల ముందు కూర్చుని కాసేపు సేదతీరేందుకు వీలుగా ఒకట్రెండు నులకమంచాలు వేసున్నాయి. ఎర్ర మట్టి రాదారుల్లో అరుచుకుంటూ అటు ఇటు కలయతిరుగుతున్న కొన్ని కోళ్ళు, వాటి చుట్టూ కోడిపిల్లలు, మరికొన్ని ఆవులు, గేదెలు, మేకలు...పల్లెసీమలోని పశుసంపదకు ప్రతీకల్లా ఉన్నాయి. అలాగే-రాదారి మధ్యలో ఓ పెద్ద రావి చెట్టు. దాని చుట్టూ రచ్చబండ, ఆ పక్కనే...శ్రీరాముడి గుడి, ఆ గుళ్లోనుంచి అడ పాదడపా విన్పించే జేగంటల సవ్వడి..పల్లెని వీక్షి స్తున్న అనుభూతిని కలిగిస్తోందా 'ఈవెంట్'.

సరిగ్గా అపుడే, నాకు గుర్తొచ్చింది..మధూలిక పంపిన ఆహ్వాన పత్రిక. ఆ ఇన్విటేషన్ కార్డు కూడా ఎంతో వైవిధ్యంగా ఉంది.

లేలేత తామరాకు మీద అందంగా వడ్డించిన అక్షరాలు. ఈవెంట్ ప్రాధాన్యతని స్పష్టంగా, క్లుప్తంగా చెప్పినతీరూ నన్నెంతగానో ఆకట్టుకు న్నాయి.

''ఈ సంక్రాంతికి మా పల్లెకు రండి. వేదిక: శిల్పారామం. తేదీ, సమయం...మిగిలిన వివరాల తోపాటు, కాస్తంత దిగువన ఓ 'గమనిక' అంటూ 'డ్రస్‌కోడ్' గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

''పడమటిగాలి సందట్లో పడి మనం మరిచిపో తున్నామనుకుంటున్న మన చీరకట్టు, పంచెకట్టు తప్పనిసరి. ఈ 'డ్రస్‌కోడ్'తో శిల్పారామంలో అతిథులంతా సందడి చేస్తారని అభిలషిస్తూ'' అని అందులో ఉంది. అది చదవగానే మధూలిక అంటే అంతకుముందున్న ఇష్టం రెట్టింపైంది. తుపానువే గంతో చుట్టుముట్టేస్తున్న కార్పొరేట్ కల్చర్‌తో మనమంతా కొట్టుకుపోతున్న నేపథ్యంలో, సరదా సరదా సాయంత్రాలను హృద్యంగా పోగుచేసి ప్రజెంట్ చేసేందుకు దేశంలోని అన్ని మహానగరాల తోపాటు హైదరాబాద్‌లో కూడా కొత్తగా 'ఈవెంట్స్' సంస్కృతి పుట్టుకొచ్చింది. ఈ నేప థ్యంలో తనదైన శైలితో ప్రత్యేకతను చాటు కుంటూ ఓ 'ఈవెంట్ మానేజ్‌మెంట్' సంస్థని సమర్థవంతంగా నిర్వహిస్తోంది మధూలిక. బాగా తెలిసిన ఓ కార్పొరేట్ సంస్థ తరపున మధూలిక నిర్వహించిన 'ఈవెంట్'కి గతంలో వెళ్లడంతో ఆమె పరి చయమైంది. ఆమె తలపే గుండెల్లో గులాబీలు పూయి స్తోంది. పరిమళాలు వెదజల్లు తోంది.

ఆలోచిస్తూనే ఒక్కసారి చుట్టూ చూసాను. నేనున్నది హైదరాబాదేనా? అనే సందేహం వచ్చింది.

లైట్‌జీన్స్‌లో ఒదిగిపోయే ఆడపిల్లలు అపరం జిబొమ్మల్లా తయారై పట్టుపరికిణీల్లోకి ఎంచ క్కగా దూరిపోయారు. మగాళ్లంతా పంచెకట్టు లోకి మారిపోతే, మహిళలు ఆకర్షణీయమైన చీర ల్లోకి తమ సొగసుల్ని తర్జుమా చేసేసారు. ఈ 'డ్రెస్‌కోడ్'కి నేను సైతం మినహాయింపు కాను.

కాగా, మనదైన చీరలోని సొగసులారబోస్తూ కన్పించిన సుందరీమణులను చూస్తుంటే, 'మహి ళల మనోభావాల్ని వ్యక్తం చేసేవి చక్కనైన చీరలే'నంటూ నాకెక్కడో చదివిన ఓ 'వస్త్రనం దనం' వారిచ్చిన 'యాడ్' కాప్షన్ గుర్తొచ్చింది.

''హలో, ఎంతసేపయింది మీర్రొచ్చి?'' ప్రశ్న వినవచ్చిన దిశగా చూసాను. మధూలిక షిఫాన్ చీరలో తుఫాను రేపుతూ.

పంచెకట్టు, లాల్చీలో ఉన్న నన్ను చూస్తూ- ''దసరాబుల్లోడులా మీరెంతో బాగున్నారు. సూటు కోటులో చూసిన కళ్లకి ఒక్కసారి ఇలా కనపడేసరికి నవ్వాపుకోలేకపోయాను. ఫీలవ కండి'' అంటూనే మళ్ళీ మళ్ళీ నవ్వింది.

''నాకు తెలిసిన పరంధామయ్యగారనీ ఓ ట్రెడి షనల్ ఓల్డ్‌మాన్..ఎప్పుడూ పంచెలోనే ఆఫీసుకి వస్తారు. ఆయన్ని సంప్రదించి మరీ, ఈ పంచెక ట్టుకున్నాను'' ఆమె నవ్వులకు స్పందించి వెన్వెం టనే వివరణిచ్చుకున్నాను.


''ఎప్పుడూ కోటులో శరీరాన్ని దూర్చి, మెడకో 'టై' మిగించి గాలాడక ఉక్కిరిబిక్కిరయ్యే మీరెంతో ఉల్లాసంగా కన్పిస్తున్నారీ వస్త్రధార ణలో. ఎంత బాగున్నారో చెప్పలేను'' అందామె.

ఆమె అలా ప్రశంసించేసరికి నాలో తెలియని ఉల్లాసం కలిగింది. 'ఎంత బాగున్నారో చెప్పలేను' అన్న ఆమె మాటలు పదే పదే చెవుల్లో గింగుర్లు తిరుగుతున్నాయి. యధాలాపంగా ఆ మాటల్ని ఆమె అన్నా, ఆమెనే ఇష్టపడుతున్న నాకు మాత్రం అవి తెగ నచ్చేసాయి. సరిగ్గా అపుడే ఆమెని పరిశీల నగా చూసాను.

చీరలో ఎంతో అందంగా ఉంది మధూలిక. అజంతా శిల్పానికి ప్రాణమొచ్చినట్లు ఎంతో హృద్యంగా ఉందామె. పిల్లగాలికి అల్లనల్లన ఊగే ముంగురులు, సదా పెదవులపై జాలువారే చిర్న వ్వులు, నవ్వుతున్నప్పుడు చిన్నగా పడే బుగ్గ సొట్ట, నక్షత్రాల్లా మెరిసే రెండు కళ్లు, శంఖాకారపు

## 15 లక్షల 'పోకిరి' పిల్ల!

**'పోకిరి' చిత్రంలో హైలైట్‌గా నిలిచిన 'ఇప్పటి దాకా నా వయసు నిండా పదహారే' పాటలో తన నడుం ఊపులతో కుర్రకారుని హుషారెక్కించిన క్రేజీ డాన్సర్ ముమైత్ ఖాన్ ఇప్పుడు మంచి డిమాండ్ సంపాదించుకుంది. ఓ తమిళ నిర్మాత తన చిత్రంలో ఆమెని ఓ ఐటమ్ నంబర్ చేయమని అడిగితే ఏకంగా '15 లక్షలు' డిమాండ్ చేసిందిట. అంతే కాదు, ఆ పాటని జస్ట్ నాలుగు లేదా ఐదు రోజుల్లోనే షూట్ చేయాలని కూడా కండిషన్ పెట్టిందిట. అందుకు ఆ నిర్మాత కూడా ఎస్ అనేశాట్ట. ఇలా సినిమాకి ఓ పాట చేసుకున్నా మంచి గిట్టుబాటే కదా!**



మెడలో మెరిసే సన్ననైన గొలుసు, పల్చటి పైటచాటునుంచి కించిత్ గర్వంతో తొంగి చూసే మురి'పాల'పుంతలు, నాజూకైన లేనడుములో ఊరించి, ఉడికించే చిన్ని మెలిక, గోదారి సైకత తీరాన్ని తలపించే నాభి, భావకవి విరచిత కవితా సంపుటిలోని అందమైన పేజీల్లా అలరారే చీర కుచ్చిళ్ళు.

తెల్లని పాదాలను ముద్దిడే వెండి పట్టీలు, అవి చేసే చిరునవ్వుళ్లు.. అన్నింటినీ పరీక్షగా చూస్తున్నాను. ఏ దివిసీమనుంచో ఓ సరస శృంగార అప్సరస కేవలం తనకు మాత్రమే సొంతమైన సౌందర్యాన్నంతా చిలికిస్తూ, ఈ భువికి దిగివచ్చినట్లనిపించింది. అజరామరఖ్యాతిని సముపార్జించుకున్న ప్రబంధకావ్యాల పదబంధాలనుంచి పారిపోయి వచ్చిన కావ్యకన్యక తన లేలేత సొగసుసోయగాల సమ్మోహనాస్త్రాలతో ఈ భూప్రపంచాన్ని మెస్మరైజ్ చేసేందుకు వచ్చిందా? అన్న సందేహం కలిగిందామెని అలా చూస్తుంటే.

ఆమె ముందు నడుస్తోంది. నేను వెనుక నడుస్తున్నాను.

''ఎలా ఉంది ఎట్మాస్ఫియర్?'' ఆమె అడుగుతోంది.

''భాషలో చెప్పలేనంత స్థాయిలో హైటెక్ సిటీలో ఇంత అందమైన పల్లెని ఆవిష్కరించాలని మీకెలా అనిపించింది? అసలా థాట్ ఎలా వచ్చింది. మీ క్రియేటివిటీకి నా జోహార్లు'' చెప్పాను.

''మీకసలు మాటలే రావనుకున్నానే..చాలా బాగా మాట్లాడుతున్నారు.''

''మీకన్నానా?'' అని నేనంటే, చూపుల నక్షత్రాలు వెలిగించి మరీ నవ్వేసింది మధూలిక.

నైంటీన్ సిక్స్టీస్, సెవంటీస్, ఎయిటీస్‌లోని ఓల్డ్ తెలుగు మెలోడీలు శ్రావ్యంగా వినవస్తున్నాయి. ఘంటసాల, ఎ.ఎం.రాజు, పిఠాపురం, మాధవపెద్ది, పి. లీల, పి.సుశీల, జిక్కి ఇలా ఎంతోమంది గాయనీగాయకులు పాడిన 'ఆపాత మధురాలు' అమృతధారలై కురిసాయి. ఒక్కసారిగా మనసున మల్లెల మాలలూగుతున్నాయి. అతిథుల రాక జోరందుకున్న తర్వాత, హుషారుగా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. చిన్ననాడు ఆడుకున్న ఆటలెన్నింటినో పరిచయం చేస్తూ 'ఈవెంట్'లో ఆడించారు. కోతికొమ్మచ్చి, బిల్లంగోడు, గోళీలు, దాగుడుమూతలు, దొంగాట...ఆడుతుంటే, బంగారు బాల్యం గుర్తొచ్చింది. తర్వాత, అరిటాకుల్లో వడ్డనలు, నెయ్యి, పప్పు, పులిహోర, అరిసెలు, గారెలతో తెలుగింటి వంటకాల రుచి..

'ఈవెంట్' ముగిసేసరికి అర్ధరాత్రి అయింది. చక్కని వినోదంతోపాటు, కడుపునిండా భోజనం లభించడంతో కంటిమీదకు కునుకొస్తోంది. వీడ్కోలు తీసుకుని, నే కారెక్కబోతుండగా మధూలిక అంటోంది..''నేనెందుకు మిమ్మల్ని ఆహ్వానించానో తెలుసా? మీరూ మా క్లయింట్ కావాలని. మీ సంస్థ నిర్వహించే ఏదైనా అకేషన్ మాకప్పగించకూడదూ-ప్లీజ్! సీరియస్‌గా తీసుకోండి. మీలాంటి ప్రతిష్టాత్మక సంస్థలకు కూడా ఈవెంట్స్ చేయాలని కుతూహలపడుతున్నాం. పాజిటివ్‌గా థింక్ చేసి మమ్మల్ని ప్రోత్సహించండి. చూసారుకదా, మేం నిర్వహిస్తున్న థీంలు. ఇవేకాదు కాలంతోపాటు పరుగులు పెట్టేందుకు మా 'ఈవెంట్స్' సంస్థ వెనుకాడబోదు. ఆధునికత ఉట్టిపడేలా 'థీం'లను కూడా మేం నిర్వహిస్తాం. ఉదాహరణకి కౌబాయ్ థీమ్, డిస్కో థీమ్, కార్టూన్ థీమ్‌లను కూడా మా 'ఈవెంట్స్' తరపున కండక్ట్ చేసిన అనుభవం మాకుంది'' చెబుతోందామె.

అప్పుడడిగాను నేను-''ప్రేయసీ ప్రియుల కోసం ప్రత్యేకించి 'థీం'లు లేవా?'' అని.

''ఎందుకు లేవూ! వైట్ అండ్ రెడ్ థీమ్, వాలెంటైన్ థీమ్‌లున్నాయి...ఏం మీ ఫియాన్సీ కోసం 'థీంపార్టీ' అరేంజ్ చేయాలనుకుంటున్నారా?'' అమాయకంగా అడుగుతోంది మధూలిక.

'అవున'న్నట్లు తలూపాను.

''ఎవరో, ఆ అదృష్టవంతురాలు?''

''మీకు తెలుసు''

''నాకా?''

''అంతలా ఆశ్చర్యపోకండి. ఆమెని చూపించాక ఆశ్చర్యపోయేందుకు కొంతైనా ఉంచండి'' అంటూనే కారుని పోనిచ్చాను. నా కారు దూరమయ్యేదాకా ఆమె చేతులూపుతూ వీడ్కోలు చెబుతూనే ఉంది. అలా ఆమె ''బై బై'' చెబుతుంటే నాకెంతో ఆనందం కలిగింది. అంతే!

★ ★ ★

''సర్! మీరు సూచించినట్లుగా 'వాలెంటైన్ ఈవెంట్‌కి' అన్నీ అరేంజ్ చేసాను. వేదిక...సైబరాబాద్‌లోని 'ఫియాన్సీస్ పేరడైజ్'. ఈ 'థీంపార్క్' ప్రత్యేకించి ప్రేయసీప్రియులకోసం మాత్రమే ఆవిర్భవించింది. మీరూ, మీ ఫియాన్సీని తోడ్కొనిరావచ్చు'' చెబుతోంది మధూలిక.

''సాయంత్రం ఎన్ని గంటలకి?''

ఆమె వివరాలందించింది. చివరగా ''మీ ఫియాన్సీని తీసుకురండి..మనసు విప్పి మాట్లాడుకోవచ్చు''

ఫోన్ పెట్టేసిన తర్వాత మనసు మనసులో లేదు. 'వాలెంటైన్ థీం' 'ఈవెంట్'ని సక్సెస్ చేసుకోవాలి. సుప్రభాతం నుంచి సుషుప్తి వరకూ పెదాల నుంచి పదాల వరద వెల్లువెత్తుతున్నా మనసుకి నచ్చిన నేస్తం ముందు 'ఐ లవ్ యూ!' అనే మధురోహను పంచుకోలేని ఏదో అశక్తత. దాన్ని ఛేదించాలి. 'నువ్వు నాకు నచ్చావ్', 'నువ్వేకావాలి,', 'నువ్వు లేక నేను లేను' అంటూ అపుడే రేకులు విప్పుకుంటున్న ముద్దుగులాబీని ఇన్నాళ్ళూ తన హృదిలో పీఠం వేసుకుని కూర్చున్న ఫియాన్సీకి అందించి తన మదిలో భావాన్ని స్పష్టం చేసేయాలి. ఏడాదికోసారి వచ్చే ఫిబ్రవరి 14 'ప్రేమికుల రోజు' కాదిది. నే సృష్టించుకున్న ప్రత్యేకమైన 'వాలెంటైన్' ఈవెంట్. ఈ ఈవెంట్‌తో నా ప్రేయసి నాకు దగ్గరవ్వాలి. ఆరోజు ఆఫీసు పని చెయ్యాలనిపించలేదు. కారేసుకుని ఊరంతా బలాదూర్‌గా తిరిగాను. 'షాపింగ్' చేసాను. ఆరయేసరికి 'ఫియాన్సీస్ పేరడైజ్' ముందు కారాపాను. మధూలిక ఉత్సాహంగా ముందుకు వచ్చి స్వాగతించింది. కారులో నుంచి నేనొక్కడినే దిగుతుండడంతో ఒకింత ఆశ్చర్యపోతూనే ''ఆమె రాలేదేం?'' తొలి ప్రశ్న.

''వచ్చింది''

''వచ్చిందా, ఏదీ...ఎక్కడా?'' చుట్టూ చూసింది.

థీంపార్క్‌లో కొలువుతీరిన టేబుల్స్ చుట్టూ అప్పటికే కొంతమంది ప్రేయసీప్రియులు చేరి ముసిముసిగా నవ్వుకుంటూ, అప్పుడప్పుడూ సిగ్గుపడుతూ కబుర్లాడుకుంటున్నారు. వాళ్లలో ఎక్కడా ఒంటరిగా కూర్చుని ప్రియుడి కోసం ఎదురుచూస్తున్న 'అభిసారిక' లాంటి స్త్రీ మధూలికకు కన్పించలేదు. అందుకే మళ్లీ అడిగింది- ''ఆమె వచ్చేసిందా?'' అని.

''అవును. వచ్చేసింది. నాకన్నా ఆమెకే తొందరెక్కువ కదా! అందుకే ముందుగా ఇక్కడికి వచ్చేసింది. ఇన్నాళ్ళూ రెండుమూడుసార్లు కలుసుకున్నాం. కానీ ఎప్పుడూ మనసులో మాట బయటపెట్టుకోలేదు. ఇప్పుడు నా గుండె చప్పుడు ఆమెకి విన్పించాలని ఈవెంట్ ఏర్పాటు చేసాను'' చెబుతు



న్నాను. మసక మసగ్గా వెలుగుతున్న విద్యుత్ దీపాల కాంతిలో, మధ్యలో ఏర్పాటు చేసిన చిన్ని వేదిక మీద సింగర్స్ మధురమైన ప్రేమగీతాలాలపిస్తున్నారు.

'రిజర్వ్‌డ్' అని బోర్డు పెట్టి ఉన్న ఓ టేబుల్ దగ్గరకి మధూలిక నన్ను తీసుకొచ్చింది.

''మధూలికా!'' మొట్టమొదటిసారిగా ఆమెని పేరెట్టి పిలిచాను. ఆ తర్వాత అన్నాను..''నువ్వేదో 'ఈవెంట్స్' కండక్ట్ చేస్తున్నావని వాలెంటైన్ ఈవెంట్ నీకప్పగించాను. నిజానికి ఇలాంటి 'ఈవెంట్స్' మన సంస్కృతిలో ఎన్నో? ఒక ఆడ, ఒక మగ ఒకర్నొకరు చూసి నచ్చుకునేందుకు 'పెళ్లి చూపుల' ఈవెంట్. నచ్చి, అన్నీ కుదిరాక వారిద్దరినీ 'దాంపత్యబంధం'లో బిగించేందుకు 'పెళ్లి' అనే ఈవెంట్. తాళిబంధంతో ఏకమైన వారిద్దరూ 'తేనెవెన్నెల' మనసారా జుర్రుకునేందుకు 'శోభనం' ఈవెంట్..ఇలా ఎన్నో ఈవెంట్స్ మనకున్నాయి. ఆధ్యాత్మికంగా కూడా ఇంటిల్లిపాదినీ కలిపేందుకు అనేక వ్రతాల ఈవెంట్స్ కూడా ఉన్నాయి'' నేనేం చెబుతున్నానో అర్థం కాక అయోమయంగా చూస్తోంది మధూలిక.

''నా సంస్థ నిర్వహించే ఏదైనా ఓ అకేషన్‌ని సెలబ్రేట్ చేసేందుకు అవకాశమివ్వమని నన్నడిగావు. అంతకన్నా ఎక్కువగా, నా పర్సనల్ ఈవెంట్‌ని కండక్ట్ చేయమని సూచించాను. ఈ ఈవెంట్‌కి కేవలం నువ్వు నిర్వాహకురాలివే కావు అన్నీ నీవే. నువ్వడిగావని కాదుకానీ, ఎప్పట్నుంచో నేనెంచుకున్న నా 'ఫియాన్సీ'కి నా మనసులో మాట చెప్పేందుకు అవకాశం కోసం ఎంతగానో ఎదురు చూస్తుండగా నీ ప్రపోజల్ నాకు తోవ చూపించింది. అందుకే నువ్వన్న ప్రేయసీ ప్రియుల 'వాలెంటైన్ థీం'తో, మన ట్రెడిషన్‌లోని 'పెళ్లిచూపుల'ను ఏర్పాటు చేసి నా ప్రేయసిని ఆహ్వానించాను'' అంటూ ఊపిరి తీసుకునేందుకు కాసేపు ఆగాను.

''అదిసరే, మీ మనసుకి నచ్చిన నెచ్చెలి ఎక్కడా, ఏదీ, ఇంకా రాదేం. సిగ్గుతో దాగుడుమూతలాడుతోందా?'' మధూలిక ప్రశ్న.

''వచ్చింది. నా ఎదురుగానే కూర్చుంది'' అన్నాను. ఆశ్చర్యమో, అర్థంకాని అయోమయమో....మధూలిక ముఖం మీద అపరిచిత భావ వీచిక ఒకటి కదలాడింది. మళ్లీ తలెత్తి సూటిగా చూస్తూ ''ఏమంటున్నారు?'' అని అడిగింది.

నేను గొంతు సవరించుకుని మళ్లీ అదే వాక్యాన్ని రిపీట్ చేసాను.

''అంటే..నేను..నేను'' ఉక్కిరిబిక్కిరవుతూ అంటోంది మధూలిక. సరిగ్గా, అప్పుడే సింగర్స్ నాకిష్టమైన 'ఖడ్గం' చిత్రంలోని 'నువ్వూ..నువ్వూ' పాటని ప్రారంభించారు. కాకతాళీయంగానైనా ఆ పాట నాకెంతగానో స్ఫూర్తినందించింది. వెన్వెంటనే చెప్పేసాను..''అవును, మధూ! నిన్ను చూసిన మొదటి క్షణంలోనే ఎందుకో 'నువ్వు నాదానివే'నని భావించాను. నీకోసం కొన్ని రాత్రులు నిద్రమాని కలవరించాను. నీవులేని నా బతుకు అసంపూర్ణ వర్ణచిత్రమని తలిచాను. ఈ విషయం నీకెలా చెప్పాలో తెలియక తికమక పడుతున్న వేళలో- నీ ప్రపోజల్.ఈ ఈవెంట్‌కి దారితీసింది''

తర్వాత, సరిగ్గా 'పెళ్ళి చూపుల్లా'గానే అయిదు నిముషాల్లో తంతు పూర్తయింది.

'ఈవెంట్' నిర్వాహకురాలిగా సమర్థతతో పాటు, సదా చిర్నవ్వులు పూయించే వ్యక్తిత్వం తెగ నచ్చిందని చెప్పేసాను.

తర్వాత ''నే నచ్చానా?'' అని సూటిగా, ఏ మోమాటం, బెరుకు లేకుండా అడిగేసాను.

అన్నీ వింది. ఆ తర్వాత సిగ్గుతో ముఖం దించుకుంది. ఆధునికత ఎంత మయించుకొస్తున్నా, ట్రెడిషనల్ తెలుగు గర్ల్ తనకు వరుడు నచ్చాడని చెప్పేందుకు ఉపయోగించే సాదా సీదా చిట్కానే ఆమె కూడా నామీద ప్రయోగించింది. ఆ 'కమ్యూనికేషన్' వారధే- రెండక్షరాల 'సిగ్గు'.

ఆ భాష ద్వారా, ఓర చూపుసైగ ద్వారా 'ది గ్రేట్ ఈవెంట్ మానేజర్' మధూలిక కూడా తన ఇష్టాన్ని వ్యక్తపరిచింది. అప్పుడు కూడా ఆమె పెదవి కొమ్మలపై చిర్నవ్వుల పూలు పూయడాన్ని నేను గమనించకుండా ఉండలేకపోయాను. ఆ తర్వాత ఒక్క నిముషం కూడా వృధా చేయలేదు. నే తెచ్చిన బంగారు ఉంగరం 'నిశ్చితార్థ' ఉంగరంగా ఆమె వేలికి తొడిగాను. తొలి బహుమతిగా 'శిల్పారామం' ఈవెంట్‌లో మధూలిక కట్టిన షిఫాన్ శారీనే మరోకొత్త డిజైన్‌లో ఆమెకి ప్రెజెంట్ చేసాను. ఈవెంట్ సందర్భంగా థీంపార్క్‌లోని ప్రేయసీ ప్రియులందరికీ ఆతిథ్యం ఇచ్చి మరీ శుభాకాంక్షలందుకుని, జంటగా కారువరకూ చేతిలో చేయి వేసుకుని నడిచాం. నిజానికి, మాది, మామూలు ప్రేమకథే. ఈ మా కథలో చెప్పుకోదగ్గ ఏ మలుపులూ లేవు. విలన్లసలే లేరు. కాకుంటే, 'ఇష్టసఖి' పట్ల అంతరంగంలో అంతర్లీనంగా ప్రేమభావావేశం పొంగిపొర్లుతున్నా పెదవి దాటి రాకపోవడమనే 'కమ్యూనికేషన్' గాప్ మా ఇద్దరినీ, ప్రత్యేకించి నన్ను ఎంతగానో కలవరపరిచింది. ఒక్కోసారి 'నువ్విష్టమ'నే విషయాన్ని ఆమె ముందు ప్రస్తావించకుండానే జీవితంలో ఆమెని కోల్పోతానేమోననే భయంతో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. అందుకే 'మౌనాన్ని వీడండి..మీ 'ఫియాన్సీ'కి మీ మనసులో మాటని నిర్భయంగా చెప్పేసేయండి. ఆమె ఔనని గ్రీన్‌సిగ్నల్లిచ్చేస్తే ముందు పెళ్లి కార్డు, తర్వాత 'శుభం కార్డు' అని నా ఫ్రెండ్సందరికీ చెప్పేయాలనుకుంటున్నాను. ఈ మనసులోని మాట వ్యక్తం చేయలేని నిస్సహాయత కారణంగా ఎందరో మూగప్రేమికులు తమ

## అన్నీ కరెన్సీ బంధాలేనా?

**ద**ర్శకుడు కృష్ణవంశీ-హీరోయిన్ రమ్యకృష్ణల పెళ్లి కాస్తా ఇప్పుడు పెడాకులయ్యే రూటులో వుందని టాలీవుడ్ సినీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నారు. డెలివరీకని చెన్నయ్‌కి రమ్యకృష్ణ వెళ్లడం, కొడుకుని కన్నాక మళ్లీ హైదరాబాదుకి రావడానికి ఆసక్తి కనబరచకపోవడంతో ఇద్దరి మధ్యా దూరం బాగా పెరిగిపోయిందిట. చెన్నయ్‌లోనే టీవీ సీరియళ్ల షూటింగ్‌తో బిజీగా వుంటోంది రమ్య. డబ్బు విషయంలోనే కృష్ణవంశీ-రమ్యకృష్ణల మధ్య గొడవలు మొదలై అవి విడిపోయే వరకూ దారితీస్తున్నట్టు చెప్పుకుంటున్నారు.



ప్రేమను సఫలం చేసుకోలేకపోతున్నారనిపిస్తోంది నాకు.

ఆ తర్వాత కొద్దిరోజులకే మేం భార్యాభర్తలమయ్యామని ప్రత్యేకించి చెప్పనవసరం లేదేమో!

అయితే మా 'పెళ్లిపుస్తకం' తొలిపేజీ ఎంతో హృద్యంగా తీర్చిదిద్దింది శ్రీమతి మధూలిక, ది గ్రేట్ ఈవెంట్ మానేజర్.

★ ★ ★

''వాలెంటైన్ థీంలో మనసిచ్చిపుచ్చుకున్నాం. దంపతులుగా తొలిరేయి జీవితాన్ని పంచుకునేందుకు కూడా ఓ 'థీం' కావాలి కదా! 'ఖజురహో'తో తొలిరేయి సెలబ్రేట్ చేసుకుందాం'' అంటూ ఆమె తన గదిలోకి తీసికెళ్లింది. ఆశ్చర్యంతో నోట మాటరాలేదు నాకు. ఈ లోకంలోకి వచ్చినది మొదలు వరుసక్రమంలో ఎన్నో రాత్రులు వస్తాయి. మరెన్నో రాత్రులు ఏ ప్రభావం లేకుండా అతి నిశ్శబ్దంగా వీడ్కోలు పుచ్చేసుకుంటాయి. అందులో కొన్ని నీరవ నిశీధులుంటే, కొన్ని చల్లగా వెన్నెల్లు వెదజల్లే పున్నములుంటాయి.

అలా పుణ్యాల పున్నములను వెంటబెట్టుకుని, వచ్చిన మొదటిరాత్రిలోకి అడుగుపెట్టాను నేనూ శ్రీమతితో సహా.

మల్లెల దండలతో అలంకరించిన పట్టెమంచం, మత్తెక్కించే అగరొత్తుల ధూపం, పళ్లాల నిండుగా అమర్చిన స్వీట్లు.. అమ్మలక్కలు తోడురాగా, తెల్ల చీరలో వయ్యారాన్ని దాచుకుంటూ పాలగ్లాసుతో నెమ్మదిగా కదిలొచ్చే శ్రీమతి ఇదీ 'ట్రెడిషనల్ శోభనపు ఈవెంట్'.

కానీ మాధూలిక తీరే వేరు. ఆమె సరికొత్త 'ఈవెంట్' మానేజర్ కదా!

ఆమె చెబుతోంది-''ఖజురహో థీం ఇది. పెళ్లయిన భార్యాభర్తలకు మాత్రమే ప్రత్యేకం. 'ఖజురహో' పేరు తలచుకుంటేనే కమనీయ, రమణీయ శృంగార దృశ్యాలెన్నో కళ్లవాకిళ్ల ముందు ఆవిష్కృతమవుతాయి. ప్రాచీన నాట్యరీతులు, కామోద్రేకపూరితమైన నృత్య భంగిమలు, పురాణ కథలు, జానపదాలు అపూర్వ దృశ్యాలుగా మనో యవనికపై కదలాడతాయి. ఒకప్పుడు ఖర్జూరపు చెట్లు దట్టంగా ఉన్నందున ఆ ప్రదేశానికి 'ఖజురహో' అని పేరొచ్చిందని చెబుతుంటారు. ప్రస్తుతం అక్కడ ఖర్జూరపు చెట్లు కన్పించకున్నా ప్రపంచ దేశాల పర్యాటకుల్ని మాత్రం అరుదైన శిల్పాలతో 'ఖజురహో' ఆకట్టుకుంటోంది. కేవలం టూరిజం కారణంగానే ఆ చిన్ని గ్రామం ఎయిర్‌పోర్ట్ ఉన్న గ్రామంగా ఎంతో ఎదిగింది'' మౌనంగా వింటున్నాను ఆమె మాటల్ని. గతంలో 'ఖజురహో' గురించి నేనూ కొంత తెలుసుకున్నాను. శృంగారాన్ని కళ్లకు కట్టేనట్లు తెలియజేసే అపురూప వేదికని తెలుసు. అయితే ఆ శిల్పాలను ఎపుడూ చూసే అవకాశం లభించలేదు. దాంతో, కళ్లింతలు చేసుకుని గదంతా పరికించాను. ముగ్ధమనోహరమైన 'ఖజురహో' శిల్పాల నిలువెత్తు చిత్రాలు అక్కడ కొలువుదీరి ఉన్నాయి. ఒక్కో చిత్రం ఒక్కో కథ చెబుతోంది. స్త్రీ, పురుషుల నడుమ ఉన్న ఆకర్షణనీ, అనురక్తినీ, మోహాన్ని, రెండు శరీరాల కలయికతో సిద్ధించే 'సంపూర్ణత్వాన్ని' ఆయా శిల్పాలు అర్థవంతంగా తెలియచెపుతున్నాయి. వాత్సాయన కామసూత్రాలకు అవి భాష్యం చెబుతున్నట్లు, 'సృష్టికార్యం'లోని రహస్యాల్ని బట్టబయలు చేస్తున్నట్లు తోచింది నాకు. స్పర్శ, దగ్గరితనం, చుంబనం, ఆలింగనంతోపాటు చిట్టచివరి అంశమైన 'మైథునం' కూడా రసవత్తర భంగిమల ద్వారా శిల్పాల్లో ఆవిష్కరించారు.

''నువ్వెప్పుడైనా 'ఖజురహో' వెళ్లావా?'' అడిగింది మధూలిక.

''లేదు''

''ఈ రాత్రి వెడదాం'' అంటోంది మధూలిక.

వర్తమాన ప్రపంచం పోకడలు నాకొక్కసారిగా గుర్తొచ్చాయి. విపరీత వేగంతో మనమధ్యకు దూసుకువస్తున్న 'సైబర్'కల్చర్ నేపథ్యంలో శృంగారం ఎంత పలచబడిపోయిందో తలుచుకుని గుండె గుభిల్లుమంది. ఊరూ వాడా పుంఖానుపుంఖాలుగా పరుచుకుంటున్న 'అశ్లీల నీలి' చిత్రాల సి.డి.లు గుర్తొచ్చి తలబాదుకోవాలన్పించింది. తెలుగునాట అగ్రతార నగ్నంగా స్నానం చేస్తున్న దృశ్యాలు, దేశరాజధాని ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థుల కామచేష్టలు వార్తలకెక్కిన వైనం తలుచుకుంటే 'ఈతరం' మీదనే వెగటుపుడుతోంది. అంతెందుకు, మన రాష్ట్రం విశాఖపట్టణంలోని ముక్కుపచ్చలారని విద్యార్థులు 'సైబర్‌కేఫ్'లలో చేరి చేస్తున్న కార్యక్రమాలు వార్తలకెక్కిన వైనం అసహ్యం పుట్టిస్తోంది.

అవన్నీ తెలుసున్న నాకు ఈరోజు, ఈ రాత్రి మధూలిక చూపించిన 'ఖజరహో' చిత్రాల్లో కామం కన్పించలేదు. కోరిక జ్వలించలేదు. వాంఛ పడగవిప్పి ప్రకోపించలేదు. అది తప్పనిసరిగా తెలుసుకుని తీరాల్సిన శాస్త్రంలా కన్పించింది. మినహాయింపు లేకుండా అధ్యయనం చేయాల్సిన కళాఖండంలా గోచరించింది. శృంగారాన్ని జీవితంలో కళాత్మకంగా ఎలా పెనవేయాలో తెలియజేస్తున్నట్లు తోచింది, అత్యంత దగ్గరితనాన్ని నగ్నంగా అనుభవిస్తున్న ఆ శిల్పాల్లోని స్త్రీపురుషులను చూస్తుంటే, కాస్త రక్తి, మరికాస్త భక్తి కలిగాయి. ఎందుకో తెలీదుగానీ, ఆపుకోలేని ఉద్వేగంతో మధూలికని కౌగిలించుకున్నాను. ఆ కౌగిలింతలో జీవితాంతం నా అడుగులో అడుగు వేసి కష్టంలోనూ, సుఖంలోనూ కలిసి నడిచే ఈ తోడు దొరికిందనే భావన ఎంతో ఆనందం కలిగిస్తోంది. ఓ ఆర్తి కన్పిస్తోంది. ఓ అనురక్తి కదిలిస్తోంది. 'శృంగారం' అంటే, ఓ మగాడు, ఓ ఆడదానిపై పడి 'మృగతృష్ణ' తీర్చుకునే వ్యాపకం కానే కాదనీ, రెండు హృదయాల అపురూప సమాగమమని, రెండు శరీరాల అరుదైన సంయోగమని 'ఖజురహో' చెప్పకనే చెబుతోంది. భారతీయ సంస్కృతి అనాదిగా ఇచ్చే సందేశం అదేనేమో? 'కామి కానివాడు మోక్షగామి' కాలేడంటూనే, ఇహపరాలను బాలెన్స్ చేసే ప్రక్రియని బంగరుపళ్లెంలో పెట్టి మరీ జాతికి అందించింది. అర్థం చేసుకోలేక 'దేవాలయాల్లో బూతుబొమ్మలం'టూ కొందరు విమర్శించినా, 'శృంగారాన్ని', 'సృష్టికార్యాన్ని' మన పూర్వీకులు పవిత్రంగానే భావించారని ఇప్పుడు స్పష్టంగా నాకు తెలుస్తోంది.

అంతే! అపూర్వ 'ఖజురహో' శిల్పంలా ఉన్న మధూలికని ఇంకా దగ్గరగా తీసుకున్నాను. ఆమె కూడా తుపానువేగంతో కరుచుకుపోయింది. ఎక్కడ పుట్టామో, ఎలా పెరిగామో, ఇక్కడ కలిసాం. ఇక జీవితాంతం కలిసే ఉంటాం- ఇప్పుడు మధూలికలో 'శయనేషు రంభ'. కనిపిస్తోంది. ఒకర్నొకరు చుట్టేసుకుంటూ, వంటికి బరువనిపించే దుస్తులు కూడా విప్పేసుకుంటూ, నగ్నంగా ఒకరినొకరు వీక్షించుకుంటూ, అచ్చం 'ఖజురహో' శిల్పాలవలే నర్తించాం. రెండు సగాలుగా ఉన్న స్త్రీపురుషుల అపూర్వ కలయిక అది. తొలి చూపు, తొలిస్పర్శ, తొలి చుంబనం, తొలిరేయి..ఎప్పటికీ మరచిపోలేని జ్ఞాపకాలుగా నిలిచే ఉంటాయి.

తెల్లారి లేస్తూ ''ఎలా ఉంది, తొలిరేయి థీం?'' అనడిగింది మధూలిక.

''అదరహో..ఖజురహో'' అన్నాను అంతకంటే ఏం చెప్పాలో తోచక.

☆

